క్లుప్తంగా

ఘనంగా సత్తెమ్మతల్లి పండగ



సత్తెమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

మునగపాక : మండలంలోని నాగులాపల్లి గరికిమటంలో వెలసిన శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి పండగ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన జరిగింది. ఆలయ ధర్మకర్త బొడ్డేడ అప్పారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, వైఎస్సార్‌సీపీ నేతలు బొడ్డేడ బుజ్జి, కాండ్రేగుల ప్రకాష్, పెంటకోట జ్యోతి, మళ్ల ఉమా కాశీ తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోండి'



మునగపాక అంగన్‌వాడీ-5 కేంద్రంలో ఎంపీటీసీ సభ్యుడు గణేష్

మునగపాక : అంగన్‌వాడీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మునగపాక ఎంపీటీసీ-3 బోడకుర్తి గణేష్ పిలుపునిచ్చారు. స్థానిక అంగన్‌వాడీ-5 కేంద్రాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. బాలింతలు, గర్భిణులకు బాలామృతం, పాలు, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని లబ్ధిదారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిబ్బందిని సూచించారు.

పోతురాజుబాబు పండగ నేడు



పోతురాజుబాబు

కోటవురట్ల : కె.వెంకటాపురంలో పోతురాజు బాబు పండగను గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. పండగ సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఉదయం నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని, మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్న సమారాధన ఉంటుందన్నారు. భక్తులంతా వచ్చి, తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.

పిల్లల భవిష్యత్ నిర్దేశకులు ఉపాధ్యాయులు

మునగపాక : పిల్లల భవిష్యత్ ఉపాధ్యాయుల పైనే ఆధారపడి ఉంటుందని మ్యాజిక్ బస్ సంస్థ క్లస్టర్ మేనేజర్ శ్రీలక్ష్మి అన్నారు. మునగపాక, వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూళ్లలో ఉపాధ్యాయులతో బుధవారం సమావేశమయ్యారు. పిల్లలు క్రమశిక్షణతో స్కూల్‌కు రావడం, సమయ పాలన, చదువుపై ఇష్టం పెరిగేలా చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు సంస్థ ద్వారా బహుమతులు అందించారు. కార్యక్రమంలో అకడమిక్ ఎడ్యుకేటర్లు పాలకొండ ఆనంద్, ముత్యాల గాయత్రి, బండారు రేవతి తదితరులు పాల్గొన్నారు.

ముఠా కార్మికుల ధర్నా విరమణ

రాంబిల్లి : రసూల్ డెకర్ కంపెనీ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను ముఠా కార్మికులు బుధవారం విరమించారు. పాత పద్ధతిలో కూలీ చెల్లించాలని 15 రోజులుగా ధర్నా చేస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడంతో కంపెనీ యాజమాన్యం, ముఠా కార్మికుల నాయకులు, సీఐటీయూ నాయకులతో కార్మిక శాఖ అధికారులు చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కంపెనీ ప్రతినిధులు అంగీకరించినట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము తెలిపారు.

టీడీపీ నుంచి జనసేనలోకి

మునగపాక : జనసేన అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్ తెలిపారు. మునగపాక పీఏసీఎస్ ఆవరణలో బుధవారం మండల జనసైనికులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా టీడీపీకి చెందిన చూచుకొండ మాజీ సర్పంచ్ నరసింగరావు సుందరపు సమక్షంలో జనసేనలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్, మండల ఇన్‌చార్జి జనపరెడ్డి శ్రీనివాసరావు, పార్టీ నేతలు పాలిపిని రాము, సత్యనారాయణ, చంద్రమోహన్, చొప్పా శ్రీను, సంతోష్, కాశీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల చేవ్రాలు జగన్

గడప గడపలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమం కనిపిస్తోంది. దీంతో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటామంటూ లబ్ధిదారులు ముక్తకంఠంతో చెబుతున్నారు.



ఎస్.రాయవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



దేవవరంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

- ఇంటింటా సంక్షేమం.. ప్రజలందరికీ ఆనందం
- సీఎం జగన్‌పాలనపై సర్వత్రా సంతృప్తి
- సందడిగా 'జగనన్నే మా భవిష్యత్తు'

ఎస్.రాయవరం : ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా అందుతున్నాయా? సీఎం జగన్ పరిపాలన నచ్చిందా? గత ప్రభుత్వంలో లేనివి, ప్రస్తుత జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్నవి గుర్తించారా? అంటూ పాయకరావుపేట ఎమ్మెల్యేల గొల్ల బాబూరావు ప్రజల్ని అడిగి, వారి నుంచి వచ్చిన సమాధానాలను ప్రజా మద్దతు పుస్తకంలో రాసుకున్నారు. బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం ఎస్.రాయవరంలో ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షులు కొణతాల శ్రీనివాసరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్‌ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, సర్పంచ్‌లు భూపతి అప్పారావు, కర్రి సత్యనారాయణ, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ నీలేంద్రరావు పాల్గొన్నారు.

నక్కపల్లి : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవవరంలో సచివాలయ కన్వీనర్లు గొర్ల నరసింహమూర్తి, సఖిరెడ్డి వెంకటరమణ, ఉప సర్పంచ్ వేగేశ్న చంటి, జి.జగన్నాథపురంలో కన్వీనర్లు, గృహసారథులు కాకర వెంకటరావు, కరణం ఈశ్వరరావు, నారపురెడ్డి కుమారి, కుంచా సురేష్, పెద దొడ్డిగల్లులో గొర్ల నాగఅప్పలరాజు, గొర్ల గోవిందు, దోసలపాడులో ఎంపీటీసీ పక్కుర్తి రమణ, మాజీ సర్పంచ్ గండేపల్లి ప్రకాష్, బోదిగల్లంలో సర్పంచ్ మున్నీసా, డొంకాడలో సర్పంచ్ చందిన కొండలరావు, ఎంపీటీసీ వీసం నానాజీ, నక్కపల్లిలో సచివాలయ కన్వీనర్ శేషారత్నం, ముకుందరాజుపేటలో కన్వీనర్లు వియ్యపు శ్రీను, చొప్పా శ్రీను, చందనాడలో సర్పంచ్ తళ్ల భార్గవ్, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, నెల్లిపూడిలో సర్పంచ్ సురేష్‌వర్మ, కన్వీనర్ కురందాసు నాని తదితరుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు అంటూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజల మద్దతుపై ప్రచారం చేశారు. కుటుంబాల వారీగా అందుతున్న లబ్ధిని ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేసుకున్నారు. 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్, మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు.



పాములవాకలో స్టిక్కర్ అంటిస్తున్న మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్రీనివాసరావు

పాయకరావుపేట: పట్టణంలోని పలు ప్రాంతాల్లో జెడ్పీటీసీ లంక సూర్యానారాయణ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రూపొందించిన బ్రోచర్లను అందించారు. గృహ యజమానుల అనుమతి మేరకు గోడలకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. స్టిక్కర్‌లో ఉన్న ఫోన్ నంబర్‌కు లబ్ధిదారులతో మిస్డ్ కాల్ చేయించారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల అమలుపై సంతోషంగా ఉన్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర లెదర్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి కళ్యాణి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మునగపాక : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్లవరంలో సర్పంచ్ హేమలత నాయుడు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఇళ్ల యజమానుల అంగీకారంతో సీఎం జగన్ ఫొటో ఉన్న స్టిక్కర్ అతికించారు. ప్రజా మద్దతు పుస్తకంలో పేర్కొన్న ఐదు ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత టీడీపీకి, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మధ్య తేడాను గుర్తించి, జగన్‌కు మరో అవకాశం కల్పించాలని కోరారు.

కోటవురట్ల : మా గురించి ఇంతలా పట్టించుకున్న సీఎం ఎవరూ లేరు. జగన్ బాబే మళ్లీ రావాలి.. అంటూ 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నువ్వే జగన్'కార్యక్రమంలో పలువురు వృద్ధులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. పాములవాకలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు మంగళవారం రాత్రి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు కావాలనే ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజల మదిలో జగనన్నే ఉన్నారన్నారు. మరోసారి తమ ఓటుతో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చిన్నారులకు బంగారు భవిష్యత్‌ను అందిస్తున్న జగన్ మోహన్‌రెడ్డినే సీఎంగా గెలిపించుకోవాలని కోరారు.

ఎస్.రాయవరం : కొత్త రేవుపోలవరంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులు సందడిగా నిర్వహించాయి. భవిష్యత్తులో జగన్‌ను దీవిస్తారా అన్న ప్రశ్నకు, మా జగనన్నను మర్చిపోయే ప్రసక్తే లేదని సమాధానాలు వస్తుండటంతో నాయకులు మరింత ఉత్సాహం పొందుతున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, గుర్రాజుపేట, రామయ్యపట్నం, రేవుపోలవరం సర్పంచ్‌లు, వైబోయిన పద్మ, చోడిపల్లి అనూరాధ, రత్నం, వైఎస్సార్‌సీపీ నాయకులు రామరాజు, మధువర్మ, పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలోని పలు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. నారాయణపురంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నెట్టెం సత్యన్నారాయణ, సచివాలయ కన్వీనర్ ఎం.రాఘవేంద్ర, మండల సోషల్‌మీడియా కన్వీనర్ రేబాక రాము, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



మల్లవరంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న దృశ్యం

ఉపమాక వెంకన్న సన్నిధిలో ఎంఎస్ఎంఈ చైర్మన్



ఆనంద్‌కు స్వామివారి చిత్రపటాన్ని కానుకగా ఇస్తున్న అర్చకులు

నక్కపల్లి : ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామిని రాష్ట్ర సూక్ష్మ, మధ్య, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్ బుధవారం దర్శించుకున్నారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చిన ఆనంద్ బేడామండపం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకస్వాములు ఆనంద్ గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఉపమాక వచ్చిన ఆనంద్‌కు డెయిరీ బోర్డు డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, ఉపమాక పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు కొప్పిశెట్టి కొండబాబు స్వాగతం పలికారు, ఉపమాక భక్తులు, రైతుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో కల్యాణమండపం నిర్మించాలని స్థానికులు కోరారు. ఆనంద్‌ను కలిసిన వారిలోఎంపీటీసీలు వెలగా ఈశ్వరరావు, బచ్చలరాజు, స్థానిక నాయకులు శీరం నర్సింహమూర్తి, కొప్పిశెట్టి బుజ్జి, సిద్ధాబత్తుల సూకతాత, రమణ, రామకృష్ణ, మీగడ సత్తిబాబు, సూపర్‌వైజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

సాగులో మెళకువలపై రైతులకు అవగాహన



వ్యవసాయ విద్యార్థినులతో శాస్త్రవేత్తలు, నైర కళాశాల ప్రొఫెసర్లు

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని హరిపాలెంలో వ్యవసాయ సాగులో మెళకువలపై రైతులకు నైర వ్యవసాయ కళాశాల విద్యార్థినులు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నైర కళాశాల ప్రొఫెసర్లు, కొండెంపూడి శాస్త్రవేత్తలు హరిపాలెం సందర్శించి రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థినులు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ఈ ప్రాంతంలో రైతులు పండిస్తున్న పంటలు, సాగు విధానాలను తెలుసుకున్నారు. నైర కళాశాల ఏడీ శ్రీనివాస్, ఏడీఆర్ స్పందన, కొండెంపూడి కేవీకే శాస్త్రవేత్త రాజ్‌కుమార్, డాక్టర్ ఎస్.కిశోర్‌కుమార్, వ్యవసాయ విద్యార్థినులు తులసీ, శ్రావణి, ప్రమీల, యామినీ, నీరజ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

యలమంచిలి : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగహన పెంచుకోవాలని యలమంచిలి అగ్నిమాపకాధికారి రాంబాబు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని విజ్జు డెంటల్ కేర్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఫైర్ సేఫ్టీ పరికరాలను ఏ విధంగా వినియోగించాలో ఆస్పత్రి సిబ్బంది, అగ్నిమాపక బృందం పాల్గొని, మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్ని పోర్టల్ యాప్‌పై అవగహన కల్పించారు.

ఉపాధి పనుల్లో జాగ్రత్తలు పాటించండి



వేసవి అప్రమత్తతపై ఉపాధి సిబ్బందితో సమీక్షిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్

కోటవురట్ల : ఉపాధి పనుల్లో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉపాధి సిబ్బందితో బుధవారం సమీక్ష జరిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు, హాజరవుతున్న కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ పని ప్రదేశాలలో టార్పాలిన్లు ఖచ్చితంగా ఉండాలన్నారు. తాగునీటికి కొరత లేకుండా చూడాలని ఏపీవో గంగునాయుడుకు సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు, వీఆర్పీలు పాల్గొన్నారు.

మత్స్యకారుల వివరాల పరిశీలన

ఎస్.రాయవరం : వేట నిషేధ సమయంలో ప్రభుత్వ సాయం లబ్ధిదారులు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్టు కొరుప్రోలు మత్స్యశాఖ సహాయకులు రమణ అన్నారు. మత్యకార గ్రామం రేవుపోలవరంలో పలువురు లబ్ధిదారుల వివరాలను ఆయన పరిశీలించారు. వివరాలు సక్రమంగా ఉంటే ప్రభుత్వం నుంచి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే రూ.10 వేలు చొప్పున సాయం జమ కానున్నట్టు పేర్కొన్నారు.

గంధం అమావాస్య వేడుకలు నేడు



కొరుప్రోలులో నూకాంబిక అమ్మవారు

ఎస్.రాయవరం : మండలంలోని పలుగ్రామాల్లో గంధం అమావాస్య వేడుక ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రం ఎస్.రాయవరంతో పాటు కొరుప్రోలు, పేటసూదిపురం గ్రామాల్లో శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం జాతరను పురస్కరించుకుని పురవీధుల్లో విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. కొరుప్రోలు గ్రామంలో బుధవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు శ్రీనూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రికి భారీ బాణసంచా కాల్చి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం భక్తులు ఊరేగింపుగా వచ్చి, అమ్మవారికి పసుపు కుంకుమ, చీర సారెలు సమర్పించనున్నారు.

వ్యాసరచన విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : వివిధ పోటీల ద్వారా విద్యార్థుల్లో దాగివున్న మేధాశక్తిని వెలికి తీయొచ్చని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సమతా సైనిక్ దళ్ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బుధవారం విజేతలకు అడ్డురోడ్డులో ఎమ్మెల్యే చేతులు మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా విజేతల్ని అభినందిస్తూ, రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు.

చురుగ్గా దుర్గాదేవి ఆలయ నిర్మాణం



కొత్తపేటలో నిర్మిస్తున్న దుర్గాదేవి ఆలయం

రాంబిల్లి : కొత్తపేటలో దుర్గాదేవి ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం ఆలయ నిర్మాణ పనులను సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ కార్యదర్శి అప్పారావు, ఆలయ ఇన్‌చార్జ్ గోవిందరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు దేముడు పాల్గొన్నారు.

చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి

ఎంఎస్ఎంఈ చైర్మన్‌తో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



ఎంఎస్ఎంఈ చైర్మన్ ఆనంద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గం బాగా వెనుకబడిందని, ఇక్కడ 80 శాతం మంది వ్యవసాయ కూలీలుగానే జీవిస్తున్నారని, ప్రభుత్వ సాయంతో చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఎంఎస్ఎంఈ చైర్మన్ ఆడారి ఆనంద్‌ను కోరారు. నక్కపల్లి వచ్చిన చైర్మన్‌ను బాబూరావు కలిశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ దయతోనే నియోజకవర్గంలో రెండు(హెటిరో, దక్కన్) భారీ కంపెనీలు ఏర్పాటు కావడంతో వేలాది మందికి ఉపాధి దొరికిందన్నారు. వీటికి అనుబంధంగా చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం సహకరిస్తే మరింత మందికి ఉపాధి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరును ఏర్పాటు చేసి నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వాల్సి ఉందన్నారు. చిన్నతరహాపరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఆసక్తి కల నిరుద్యోగులు కూడా ఉన్నారన్నారు. ప్రభుత్వం తీరం వెంబడి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, ఏపీఐఐసీ ద్వారా 5 వేల ఎకరాల భూసేకరణ పూర్తయిందన్నారు. స్టార్టప్ ఏరియా గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కూడా విడుదల చేసిందన్నారు. ఈ సమయంలోనే ఎంఎస్ఎంఈ ద్వారా త్వరలో ఏర్పాటు కాబోతున్న నక్కపల్లి సెజ్‌లో చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆనంద్‌ను కోరారు. ముఖ్యంగా బీసీ, మత్స్యకార చేతివృత్తుల వారికి స్వయం ఉపాధి దొరికేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకు వచ్చిన అంశాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డికి, పరిశ్రమల శాఖామంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేయనున్నట్టు ఆడారి ఆనంద్ తెలిపారు. ఆనంద్‌ను కలిసిన వారిలో డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, శ్రీపతిరాజు, వెలగా శ్రీను, రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఇంటింటా సంక్షేమం



యలమంచిలి టౌన్ 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు



వలంటర్లకు వాటర్‌ప్రూఫ్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

- పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయం
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే యూవీ రమణమూర్తి(కన్నబాబు)రాజు అన్నారు. క్షేత్ర స్థాయిలో పథకాల అమలును తీరును ప్రత్యేక్షంగా పరిశీలించడంతో పాటు, ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం యలమంచిలి మున్సిపాలిటీ 9వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మతో కలసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తి చెందారా? పథకాలు అందని వారి వివరాలు తెలుసుకుని, సచివాలయ సిబ్బంది ద్వారా అర్హతలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగుతోందన్నారు. మన రాష్ట్రంలో అమలవుతోన్న సంక్షేమ పథకాలను దేశంలోని మిగిలిన రాష్ట్రాల సీఎంలు ఆదర్శంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. యలమంచిలి మున్సిపాలిటీలోని వార్డుల్లో సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిబ్బందిని సూచించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఆర్థిక సాయంతో వలంటీర్లకు వాటర్ ప్రూఫ్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కార్యకర్తలకు, సర్పంచ్‌లకు, నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, మాజీ ఎంపీపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, కో ఆప్షన్ సభ్యుడు దూది నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ల ఏర్పాటు



ఒంపోలులో సర్వే రాళ్ల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో చిన్నికృష్ణ

మునగపాక : సరిహద్దు వివాదాల్లేకుండా రైతుల సమక్షంలో సర్వే రాళ్ల ఏర్పాటు పనులు సక్రమంగా నిర్వహించాలని అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ సిబ్బందికి సూచించారు. మండలంలోని ఒంపోలు, మునగపాక గ్రామాల్లో జరుగుతున్న సర్వే రాళ్ల పాతే ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు రీ సర్వే పనులు చురుగ్గా సాగుతుండగా, మరోవైపు రైతుల సమక్షంలో సరిహద్దుల వద్ద సర్వే రాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే మున్ముందు రైతుల మధ్య గొడవలు ఉండవన్నారు. కార్యక్రమం సాఫీగా జరిగేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఆయన వెంట ఇన్‌చార్జి తహసీల్దార్ వినయ్‌కుమార్, వీఆర్వో జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభోత్సవానికి సన్నాహాలు



ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న తోటాడ సచివాలయం

మునగపాక : మండలంలోని తోటాడ సచివాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ.40 లక్షల వ్యయంతో సచివాలయాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే.త్వరలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబురాజు) చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయ ప్రాంగణాన్ని జేసీబీ సాయంతో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాము, వార్డు సభ్యుడు మళ్ల మహలక్ష్మినాయుడు, వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డేడ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



అప్పారాయుడుపాలెంలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ వెంకటేష్

రాంబిల్లి : ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్.వెంకటేష్ సూచించారు. అప్పారాయుడుపాలెంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత, వడగాడ్పుల దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చునన్నారు. కార్యక్రమంలో దిమిలి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకుడు సుందరపు బాబు పాల్గొన్నారు.